కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
సోమవారం 11 డిసెంబర్ 2023 8 పేజీలు

## కార్తీక మాసం సందర్భంగా వేములవాడలో భక్తుల రద్దీ

సూర్య వేములవాడ / కరీంనగర్ ప్రతినిధి




(వివరాలు 2లో)

# కరీంనగర్ పార్లమెంట్ పై 'బండి' గురి

### - ఈ నెలాఖరు నుండి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్ష
### - ఎన్నికల ఫలితాల సరళిపై కార్యకర్తలతో చర్చించనున్న సంజయ్
### - వెళ్లేందుకు సిద్ధమైన సంజయ్
### - బీజేపీ గెలుపు కోసం రోడ్ మ్యాప్ రడీ చేస్తున్న బండి సంజయ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి




బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ ఎన్నికలపై ద్రుష్టి సారించారు. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు సిద్ధమైన బండి సంజయ్ అందులో భాగంగా తన పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లో బిజీగా ఉన్న బండి సంజయ్ ఆ సమావేశాల అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నాయకులు, కార్యకర్తలతో భేటీ కానున్నారు. అందుకోసం నియోజకవర్గాల వారీగా విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై సమీక్షించనున్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏ మండలాలు, గ్రామాలు, పోలింగ్ కేంద్రాల్లో బీజేపీకి అధిక ఓట్లు వచ్చాయి? ఏయే గ్రామాల్లో పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంది? పార్టీ అత్యంత బలహీనంగా ఉన్న మండలాలు, గ్రామాలు ఎక్కడెక్కడ ఉన్నాయి? అక్కడ పార్టీకి వచ్చిన ఓట్ల శాతం ఎంత? అనే అంశంపై లోతుగా విశ్లేషించనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్ష పూర్తయిన అనంతరం మండలాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమీక్షలు చేయనున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం 5 జిల్లాల్లో విస్తరించింది. మొత్తం 40 మండలాలు, 671 గ్రామాలు ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. మొత్తం 16,51,534 మంది మంది

(మిగతా 2లో)

# మా నాన్నను ఇండియాకు రప్పించండి

### - దాతలు ఆదుకోండి

సూర్య మల్లాపూర్



కుటుంబాన్ని సాకేందుకు సౌదీ అరేబియా వెళ్ళి అనారోగ్యానికి గురైన తమ తండ్రి గొట్టిపడ్త రాజు గౌడ్ ని ఇండియాకు రప్పించండి అంటూ తన ముగ్గురు పిల్లలు దీనంగా విలపిస్తున్న ఘటన కలచి వేస్తుంది. మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన గొట్టిపడ్త రాజు కు భార్య, ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు వున్నారు. ఉపాధి కోసం సౌదీ అరేబియా వెళ్లి యేడాదిన్నర గడుస్తుంది. దురదృష్టవశాత్తు రాజు అనారోగ్యానికి గురై పక్షవాతం వచ్చి కాలు, చేతు పడిపోయాయని తోటి మిత్రులు కుటుంబీకులకు సమాచారం అందించారు. చికిత్స కోసమై ఇప్పటికే ఐదు లక్షల వరకు ఖర్చు కాగా రాజు ఇండియా కు రావడానికి అకామ కోసమై మరో మూడు లక్షల వరకు అవుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో దాతలు స్పందించి ఫోన్ పే నం: 9553435531 ద్వారా ఆర్థిక సాయం చేయాలని కోరుతూ. అధికారులు, నాయకులు తమ తండ్రిని ఇండియాకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.



# పచ్చని చెట్లను (అ)క్రమంగా నరికారు !

### - హరితహారంలో నాటి.. లక్షలు వెచ్చించిన ఫలితం ఏది

సూర్య-పెద్దపల్లి రూరల్



హరిత హారంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగిన చెట్లు క్రమం తప్పకుండా అడ్డంగా నరికారు. గొడ్డలి వేటుకు చెట్లు నేలకొరుగుతున్నాయి. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రతిష్టాత్మకంగా హరిత హారంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిర్విరామంగా చేపట్టింది. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే సామెతను కాదని కొందరు పచ్చని చెట్లను నరికి వేస్తున్నారు. రోడ్ల వెంట పెరిగిన చెట్లు గొడ్డలి వేటుకు అంతరించిపోతున్నాయి. మొక్కలు, చెట్లను సమ్రక్షించాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పాలకులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైంది. అడిగేవారు లేరన్నట్లు కొందరు వ్యక్తులు ఇష్టానుసారంగా హరిత చెట్లను నరికేస్తున్నారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో రోడ్డు పక్కన ఉన్న నీడనిచ్చే (మిగతా 2లో)



### ఎన్నికల సమయంలో ఇచ్చిన
# ప్రతి హామీని నిలబెట్టుకుంటా

### - తమది ప్రజా ప్రభుత్వం.. ప్రజల కోసమే పని చేస్తుంది...
### - తనను భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదములు
### - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

సూర్య-గోదావరిఖని:



ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడంతోపాటు, రామగుండం నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని పూర్తిస్థాయిలో నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే హోదాలో మొదటిసారిగా నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు ఇక్కడి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సంపద సృష్టించి ప్రజలకు పంచడమే తమ ప్రజా ప్రభుత్వం ప్రధానమైన ఏజెండా అని, కేవలం ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని (మిగతా 2లో)



# ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటా

**(మొదటి పేజీ తరువాయి)**

చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందని, వంద రోజుల్లో మిగత నాలుగు గ్యారంటీలు అమలు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ ప్రతి సంస్థ ప్రజల కోసం పనిచేస్తుందని, ఈ పీపుల్స్ ప్రభుత్వాన్ని పూర్తిగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంకితం చేయడం జరిగిందని వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలకు వారంటీ లేదని ఎద్దేవా చేసిన బీఆర్ఎస్ నాయకులకు చెంపపెట్టు లాగా బాధ్యత తీసుకున్న రెండు రోజుల్లోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు హామీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీని గెలిపించిన జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలుపడంతో పాటు, ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీకి అమూల్యమైన ఓట్లు వేసిన ఓటర్లకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గ్రామంలో నియోజకవర్గానికి వచ్చిన మక్కాన్ సింగ్ కు బసంత్ నగర్ వద్ద పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, బుగ్గ రోడ్డు వద్ద అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, బి పవర్ హౌజ్ గడ్డ వద్ద రామగుండం కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. బి-పవర్ హౌజ్ గడ్డ నుండి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బైక్ ర్యాలీతో రాజ్ ఠాకూర్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పలువురు కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాగోని బసవయ్య ఆధ్వర్యంలో మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ శ్రేణులు ఘనసాగతం పలికినారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవునూరి కిష్టయ్య అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేతో పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. మొట్ట మొదటిసారిగా కేశవపట్నం చేరుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గజమాలులతో కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.మండల పరిధిలోని పలు గ్రామాల్లో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఘన స్వాగతం పలికిన ప్రజలు

- వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య, ఎండపల్లి**

ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలం రాజారాం పల్లి చౌరస్తా వద్ద వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి , సోనియా గాంధీ పుట్టిన రోజు నాడే ప్రమాణ స్వీకారం చేసి నేడు ధర్మపురి నియోజకవర్గానికి వెళ్తున్న తరుణంలో ఎండపల్లి మండలంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు అనంతరం వివేకనంద విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించుకొని గెలుపుకు తోడుపడిన ప్రజలకు నాయకులకు ఎప్పుడు అండగా ఉంటానని అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ అన్నారు. భారీ ప్రజానీకం తరలివచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఎక్కిలిపురం హనుమవ్వ, చెప్యారని ధర్మపురి, మద్రిపల్లి గంగవ్వ, తర్రె నర్సయ్య లు అనారోగ్యంతో బాధపడుతూ గత వారంలో మరణించగా ఇతర కుటుంబాల్ని వేములవాడ నియోజ కవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పల్లి గంగాధర్, ఎర్రం గంగ నర్సయ్య, గంధం మనోజ్, తర్రె లింగం,కట్కూరి దాసు, దయ్యాల శ్రీను, ధర్నా మల్లేశం, ఇప్ప మహేష్, అక్కనపల్లి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, దిలీప్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారం పొందిన బాల నృత్య కళాకారిణి

**సూర్య,రాయికల్**

తెలుగు వెలుగు సాహితీ వేదిక ( జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ) తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు,ఒరిస్సా,కర్ణాటక రాష్ట్రాలలో ప్రతిభ చాటిన వారికి ఇచ్చే జాతీయ పురస్కారము ను జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన బొమ్మ కంటి అంజన శ్రీ అందుకున్నది.బాల నృత్య కళాకారిణి అంజనా శ్రీ కూచిపూడి నాట్య కళా రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచి నాట్య కళా రత్న జాతీయ గౌరవ పురస్కారం ను విజయవాడలో బాల సదన్ భవనం లో అతిథుల చేతుల మీదగా పురస్కారాన్ని అందుకున్నది. ఈ కార్యక్రమంలో తమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు,రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ శాఖ తెలుగు వెలుగు సాహితీ వేదిక పాలోజు రాజకుమార్,చైర్మన్ తెలుగు వెలుగు సాహితీ వేదిక కటకం రాజేంద్రప్రసాద్,న్యాయ సలహాదారులు తెలుగు వెలుగు సాహితీ వేదిక, బొమ్మ కంటి అంజన్న శ్రీ తల్లిదండ్రులు బొమ్మ కంటి నాగరాజు గౌతమి,అలాగే ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు కరీంనగర్ జోన్ స్థాయి క్రీడలు

**సూర్య, హుజురాబాద్:**

ఈనెల 11వ తేదీ సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నాలుగు జిల్లాల స్థాయి కరీంనగర్ జోన్ హాకీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎస్జిఎఫ్ సారయ్య, రవి కుమార్ లు తెలిపారు. కరీంనగర్, పెద్దపెల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల కు చెందిన అండర్ - 14, 17 బాల బాలికలు హాకీ సెలక్షన్స్ జరుగునని వారు తెలిపారు. ఈ జిల్లాలకు చెందిన అర్హత గల బాలబాలికలు హాజరు కావాలని కోరారు. వారి వెంట ఫోటోతో కూడిన హెడ్ మాస్టర్ ధృవీకరించిన సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, డేట్ ఆఫ్ బర్త్, ఆధార్ కార్డు జిరాక్సులు తమ వెంట తీసుకొని రావాలని ఆయన కోరారు.

## నేడు గోదావరిహారతి కార్యక్రమం నిర్వహణ

**సూర్య, మంథని**

గత 12 సంవత్సరాలుగా కార్తీక మాసంలో మంథనిలో నిర్వహిస్తున్న గోదావరి మహా హారతి కార్యక్రమం సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మంథని గోదావరి వద్ద నిర్వహించనున్నట్లుగా నిర్వాహకులు ఆదివారం పోస్టర్ విడుదల చేస్తూ తెలియజేశారు.హారతికార్యక్రమం పత్రాలను మంథని లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వద్ద ఆవిష్కరించారు. గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ గోదావరి పవిత్రతను, ప్రాశస్త్యాన్ని భావితరాలకు చాటి చెప్పుటకు ఈ మహా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మానవ మనుగడకు జీవకోటికి ఆధార భూతమైన జల వనరులను పూజించడం హైందవ సనాతన ధర్మంలో భాగమన్నారు. ఈ పరంపరను కొనసాగించడంలో 12 సంవత్సరాలుగా భాగస్వాములు అవుతున్న మంథని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు నిర్వహించే కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, గోదావరి హారతి ఉత్సవ సమితి మండల కన్వీనర్ బోయిని నారాయణ, కో-కన్వీనర్ నారమల్ల కృష్ణ, గోదావరి హారతి ఉత్సవ సమితి సభ్యులు గర్రెపల్లి వెంకన్న, నాంపల్లి రమేష్, బోగోజు శ్రీనివాస్, చిదురాల మధుకర్ రెడ్డి, పాపట్ల భాస్కర్, లింగేశం తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా వేములవాడలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ / కరీంనగర్ ప్రతినిధి**

కార్తీక మాసం సందర్భంగా వేములవాడలో భక్తుల రద్దీ పెరిగింది.కార్తీక మాసంలో చివరి ఆదివారం కావడంతో భక్తులతో దేవాలయం కిటకిటలాడింది.భక్తులు కోడెలను కట్టి మొక్కులు తీర్చుకున్నారు.సాధారణ దర్శనానికి ఐదు గంటల సమయం పట్టింది.

## కరీంనగర్ పార్లమెంట్ పై 'బండి' గురి

**(మొదటి పేజీ తరువాయి)**

ఓటర్లున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీజేపీకి వచ్చిన ఓట్ల సరళిని విశ్లేషించనున్నారు. అనంతరం బీజేపీ బలోపేతం, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం బండి సంజయ్ యాక్షన్ ప్లాన్ రూపొందించి అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా రాబోయే 45 రోజులపాటు తన పార్లమెంట్ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారిని ఎన్నికలకు సన్నద్ధం చేయాలని నిర్ణయించిన బండి సంజయ్ సంక్రాంతి తరువాత నేరుగా జనం వద్దకు వెళ్లేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

## పచ్చని చెట్లను (అ )క్రమంగా నరికారు !

**(మొదటి పేజీ తరువాయి)**

చెట్లపై గొడ్డలి వేటేశారు. రోడ్డు వెంట ఉన్న చెట్లను నిర్మూలించారు. చెట్లు నరికినా అడిగేవారెవరనే ధీమానో.. ఏమో కానీ లక్షలు వెచ్చించి మొక్కలు నాటగా పెరిగిన చెట్లును యదేచ్ఛగా నరికివేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చెట్లు నరికిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మంథని బస్టాండ్ లో మహాలక్ష్మి పథకాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**సూర్య, మంథని**

తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెను వెంటనే ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేసినందుకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు హర్షం వ్యక్తం చేశారని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఆదివారం మంథని ప్రయాణ ప్రాంగణం ఆవరణలో మీడియాతో అన్నారు. ఈ క్రమంలో ఆయనతో మంథని డిపో మేనేజర్ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంథని ఎంపిపి కొండా శంకర్, రమాదేవి, అజిం ఖాన్, జమీల్ ఖాన్, జాగీరి సదానందం, తదితరులు పాల్గొన్నారు. ఈ క్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం నిరుపేద మహిళలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. టీ ఎస్ ఆర్ టీ సి కి చెందిన పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో మహిళలు కేవలం తమ గుర్తింపు కార్డు చూపి ఉచితంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చు అని తెలిపారు.

## వడ్ల లారీ బోల్తా తప్పిన ప్రమాదం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట ప్రధాన రహదారి హనుమాన్ ఆలయం మూల మలుపు వద్ద శనివారం రాత్రి వడ్ల లోడ్ తో వస్తున్న లారీ అదుపు తప్పి ప్రక్కనే గల నివాసంపై బోల్తాపడింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో దింతో తృటిలో ప్రమాదం తప్పింది. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి వడ్ల బస్తాల లోడ్ వస్తుండగా డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ఈ ప్రమాదం జరిగిందని వేంటనే లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరార్ అయినట్లు స్థానికులు తెలిపారు. లారీ బోల్తా పడిన ప్రమాదంలో గ్రామానికి చెందిన కెక్కర్ల కుమార్ ఇల్లు పూర్తిగా బీటలు పడి కూలినట్లు బాధితుడు తెలిపారు.

# ఎమ్మెల్యే చింతకుంటకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య సుల్తానాబాద్**

పెద్దపల్లి ఎమ్మెల్యేగా పదవీ ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ఆదివారం మండలంలోని గర్రేపలి నుండి భారీ బైక్ ర్యాలీతో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గర్రేపల్లి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు కల్లేపల్లి జానీ ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో భారీ గజమాలతో సన్మానించారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి విజయ రమణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయ రమణారావు కు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దాదాపు 5000 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయ రమణారావు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో జడ్పీటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన్నాయక్ దామోదర్



రావు, జనగామ ప్రశాంత్ రావు, వేగోలం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, పన్నాల రాములు చిలుక సతీష్, ఊట్ల వరప్రసాద్, ముస్త్యాల రవీందర్, అమీరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, మేడి శ్రీనివాస్, ఎండి అమినోద్దీన్, ముబీన్, గరిగే శ్రీనివాస్, రౌతు రవీందర్, మెంగేని శ్రీనివాస్, ఫహీం, రఫీక్ అబ్దుల్ రహీం (గోరె), తో పాటు వేల సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను గుర్తించిన సిఈఐఆర్ పోర్టల్

### -అందించిన కమాన్పూర్ ఎస్ఐ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నాగపురి రమేష్ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ గుర్తించిందని కమాన్పూర్ ఎస్సై బి. రాములు తెలిపారు. నాగపురి రమేష్ తన సెల్ ఫోన్ ఎక్కడో పడిపోయిందని కమాన్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోను గుర్తించి కమాన్పూర్ ఎస్సై రాములు బాధితునికి ఫోన్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశంను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని, అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరం అని తెలిపారు.

## నేడు గోదావరిహారతి కార్యక్రమం నిర్వహణ

**సూర్య మంథని**

గత 12 సంవత్సరాలుగా కార్తీక మాసంలో మంథనిలో నిర్వహిస్తున్న గోదావరి మహా హారతి కార్యక్రమం సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మంథని గోదావరి వద్ద నిర్వహించనున్నట్టుగా నిర్వాహకులు ఆదివారం పోస్టర్ విడుదల చేస్తూ తెలియజేశారు.హారతికార్యక్రమం పత్రాలను మంథని లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వద్ద ఆవిష్కరించారు. గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ గోదావరి పవిత్రతను, ప్రాశస్త్యాన్ని భావితరాలకు చాటి చెప్పుటకు ఈ మహా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మానవ మనుగడకు జీవకోటికి ఆధార భూతమైన జల వనరులను పూజించడం హైందవ సనాతన ధర్మంలో భాగమన్నారు. ఈ పరంపరను కొనసాగించడంలో 12 సంవత్సరాలుగా భాగస్వాములు అవుతున్న మంథని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు నిర్వహించే కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, గోదావరి హారతి ఉత్సవ సమితి మండల కన్వీనర్ బోయిని నారాయణ, కో-కన్వీనర్ నారమల్ల కృష్ణ, గోదావరి హారతి ఉత్సవ సమితి సభ్యులు గర్రెపల్లి వెంకన్న, నాంపల్లి రమేష్, బోగోజు శ్రీనివాస్, చిదురాల మధుకర్ రెడ్డి, పాపట్ల భాస్కర్, లింగేశం తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటేనే నెరవేర్చాలి

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి డిమాండ్

**సూర్య మంథని**



నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి ఆదివారం ఓ ప్రకటనలో తన నిరసన తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి చాలా సభల్లో ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిరోజే రైతులకు రైతుబంధు 15000 ల నిధులు తమ ఖాతాల్లో జమ చేస్తామని అంతే కాకుండా వడ్లకు 500 రూపాయలు బోనస్ పెంచుతూ వెంటనే కొనుగోలు చేస్తామని, అసెంబ్లీ సమావేశాల మొట్టమొదటి రోజునే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చి తప్పారని,ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచితంగా ప్రవేశపెట్టిన బస్ సౌకర్యం మహిళలకు ఉపయోగపడుతుంది కానీ, ఆ పథకం యొక్క భారాన్ని నిరుపేద ప్రజల మీద చూపించద్దని ఆయన కోరారు. ఇకనైనా మాటలు కాకుండా చేతలు చూపించి ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం అని నిరూపించుకోవాలని ఆయన సూచించారు.



## వడ్ల లారీ బోల్తా తప్పిన ప్రమాదం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట ప్రధాన రహదారి హనుమాన్ ఆలయం మూల మలుపు వద్ద శనివారం రాత్రి వడ్ల లోడ్ తో వస్తున్న లారీ అదపు తప్పి ప్రక్కనే గల నివాసంపై బోల్తాపడింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో దింతో తృటిలో ప్రమాదం తప్పింది. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ వరి దాన్యం కొనుగోలు కేంద్రం నుంచి వడ్ల బస్తాల లోడ్ వస్తుండగా డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ఈ ప్రమాంద జరిగిందని వేంటనే లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరార్ అయినట్లు స్థానికులు తెలిపారు. లారీ బోల్తా పడిన ప్రమాదంలో గ్రామానికి చెందిన కెక్కర్ల కుమార్ ఇల్లు పూర్తిగా బీటలు పడి కూలినట్లు బాధితుడు తెలిపారు.

## ఎమ్మెల్యే కు ఘన స్వాగతం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి ఎమ్మెల్యే గా గెలుపొందిన చింతకుంట విజయరామనరావు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి పెద్దపల్లి కి వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు మండలం లోని పెద్దకల్వల గ్రామం వద్ద ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షులు పెగడ రమేష్ గజమాలవేసి శాలువాతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. గర్రెపల్లి నుండి బైకు ర్యాలీతో వచ్చారు. డీజే పాటలతో కార్యకర్తలు నూతన ఉత్తేజంతో బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారంగుల రమేష్, ఉప సర్పంచ్ సంతోష్, ఓడ్నాల రమేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గెలుపు కోసం ఎన్నికల ప్రచారం మొదలైన నాటి నుంచి కష్టపడుతూ తనవంతు కృషి చేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ని కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ,పెద్దపల్లి జిల్లా ఓబీసీ సెల్ కార్యదర్శి జంగపెల్లి రవి, రామగిరి మండల ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు చెవుల కోటేష్ , ఆరెల్లి శ్రీనివాస్,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుంజపడుగు అరుణ్, రామగిరి మండల ఓబీసీ సెల్ గ్రామశాఖ అధ్యకులు గిరవేన రాములు యాదవ్, విరాబోయిన రాజామొగిలి, రామగిరి మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ముచ్చకృతి శ్రీనివాస్, దేవునురి రాజ్ కుమార్, మాటేటి సాగర్, ఆర్ల రాజమొగిలి,కల్వచర్ల గ్రామ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు మామిడి హరీష్, బూడిద అంజి పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక వాహనం పట్టివేత

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



%ఎతీజూ%:ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పికప్ వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఎస్ హెచ్ ఓ తెలిపిన వివరాల ప్రకారం తన సిబ్బందితో గొల్లపల్లి గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా పికప్ లోడుతో వెళ్తున్న వాహనాన్ని పట్టుకొని డ్రైవర్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా పదిరే వాగు నుండి పికప్ లో అక్రమ ఇసుక తరలిస్తుడంతో పోలీసు సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పికప్ డ్రైవర్ మహేష్ పై కేసు నమోదు చేసినట్లు రవీందర్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన మండల నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలుపొంది అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణని మహాత్మనగర్ లో మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.వీరిలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీ గవ్వ రాజేందర్ రెడ్డి ,మండల అధ్యక్షులు మోరపెల్లి రమణారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు గవ్వ రవీందర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నబోయిన రవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దైవాల శ్రీకాంత్ , బక్కి రాజకుమార్ , ఈగ సాయికుమార్ ప్రణీత్ , నిఖిల్ , సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఫాల్గొన్నారు.



# పారమిత విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసిన విద్యావేత్తలు

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక నగరంలోని పద్మ నగర్ పారమిత విద్యా సంస్థల ఆద్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరతరగతి తరువాత సీబీఎస్ఈ, స్టేట్ బోర్డు లలో ఏది ఉత్తమము, ఏ కోర్సుల్లో అవకాశాలు ఏ విధంగా ఉన్నాయి అనే అంశం పై అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యా సంస్థల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థికి పదవతరగతి తరువాత వారు వేయబోయే ప్రతి అడుగు అంతర్జాతీయస్థాయిలో వారి వారి



ఉనికి చాటుకునే విధంగా ఉండాలని లేదా గ్లోబల్ వార్మింగ్ లో పార్ట్నర్స్ గా ఉండాలి అని విద్యార్తులను ఉత్తేజ పరచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్షేత్ర సంస్థల ప్రతినిధి గా పి.వి. ఆర్.కె. మూర్తి మాట్లాడుతూ, మారిన నెప్ విద్యా విధానంలో ఈ రోజు స్టేట్ బోర్డ్ విద్యావిధానం వైపు అనేది ఒక విద్యార్థికి ఉత్తేజ స్థితి నుండి విస్తేజ స్థితి వైపు మరలించడము మారుతున్న విద్యా విధానములో మార్పుకు అడుగులు వేసే వారే రేపటి విజేతలు అవుతారని ఉద్ఘాటించారు. అలాగే డా. పరంజ్యోతి మాట్లాడుతూ సీబీఎస్ఈ, ఐఐటి వంటి పోటీ పరీక్షలు ఏవి అనుకూలంగా ఉంటాయి అని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో 600 మంది తల్లిదండ్రులు, విద్యార్థులు, పారమిత విధ్యాసంస్థల డైరెక్టర్లు, ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## మహిళలకు ప్రత్యేక కంప్యూటర్ శిక్షణ-ఉద్యోగ అవకాశాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




నేటి సమాజంలో ఎంతో ఆదరణ, ఉద్యోగ అవకాశాలు కలిగిన కంప్యూటర్ రంగంలో గత 26 సంవత్సరాలుగా సుమారు 30 వేల విద్యార్థిని విద్యార్థులకు నిరుద్యోగులకు మహిళలకు శిక్షణ ఇచ్చిన స్పేస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ మహిళలు ఒక గొప్ప ఉన్న స్థితికి చేరాలనే సదుద్దేశంతో (IT-WOMEN) నేటి మహిళ కంప్యూటర్ శిక్షణ పథకం 2003" లో భాగంగా సుమారు 200 ల మహిళలకు DCA,PGDCA, MS- OFFICE,TALLY PRIME, PHOTOSHOP, JAVA, PYTHON, AUDIO &VIDEO EDITING,GRAPHIC DESIGNING కోర్సులలో అతి తక్కువ ఫీజులతో శిక్షణ ఇచ్చి శిక్షణ తరువాత 8,000 – 20,000 జీతంతో ఉద్యోగాలు కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వేణు జంజిరాల తెలిపారు. ఇట్టి శిక్షణకు కనీస అర్హత: SSC/Inter/Degree ఈనెల 11,12,13 తేదీలలో జరిగే కౌన్సిలింగ్కు హాజరై అడ్మిషన్ పొందవచ్చు .మరిన్ని వివరాలకు: SPACE Computer Education Beside CP Building OPP BUS Stand to Church Road Karimnagar 9030124777 సంప్రదించగలరు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### - బాధిత కుటుంబానికి 5 లక్షల ఎల్ఓసి అందజేత

**సూర్య రామడుగు / కరీంనగర్ ప్రతినిధి**



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన కొలిపాక ప్రవళిక అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చూపించుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు చికిత్స నిమిత్తం రూ.లు 5 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో, ఖర్చులు భరించే స్తోమత లేకపోవడంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను ఆశ్రయించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సత్యం చికిత్స నిమిత్తం రూ.లు 5 లక్షలు ఎల్ఓసి మంజూరు చేయించి, మంజూరి పత్రాలను కరీంనగర్ లోని ఆయన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్ఓసితో తమను ఆదుకున్న ఎమ్మెల్యే సత్యం కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోక్సో కేసులో డి ఎస్పీ విచారణ

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలో గత కొంత కాలంగా ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధిస్తూ ఈ నెల 8 న ఆమెపై అత్యాచారం చేసిన రాయికల్ కి చెందిన సింగు నగేష్(35) అనునతడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు. కాగా ఇట్టి క్లేసు పై జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి దర్యాప్తు నిర్వహించారు. అనంతరం నిందితుడిని ఆదివారం మధ్యాహ్నం అరెస్టు చేసి,రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయుని జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో సీనియర్ పాత్రికేయ మిత్రుడు పల్లకొండ సుధాకర్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి పాత్రికేయులు, మిత్రులు సుధాకర్ తో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో నీతిగా, నిజాయితీగా ఉండేవాడని కొనియాడారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల శ్యాం సుందర్ రెడ్డి, వెల్ది శ్రీనివాస్, అనిల్ రెడ్డి, కొర్ని ధర్మారెడ్డి, ప్రశాంత్ గౌడ్, బండి మహేష్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కాంగ్రెస్ నాయకుల సంతాప సభ

### - నివాళులర్పించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఇనుములపెల్లి నరసింగరావు, మాజీ కౌన్సిలర్ స్వర్గీయ అనుమల్ల ( కోర్టు ) శ్రీనివాస్ ల సంతాభ సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, దుర్గయ్య,గాజుల రాజేందర్, మహంకాళి రాజన్న,అనుమల్ల చంద్రం, మన్సూర్ అలీ, రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పిప్పరి అనిత, చిట్ల లత, నాగిరెడ్డి రజిత, తదితరులు పాల్గొన్నారు.

## దొరల ప్రభుత్వం పోయింది ప్రజల ప్రభుత్వం వచ్చింది

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల లోని నాచుపల్లి, కొడిమ్యాల గ్రామాలలో ఆదివారం రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొండగట్టు ఆంజనేయస్వామి నీ దర్శనం చేసుకొని మండలం లోని పలు గ్రామాలలో పర్యటించి స్థానిక గ్రామాల ప్రజలను కలిసి తన గెలుపు కోసం ఓటు వేసి న వారికి సహకరించిన ప్రతి ఒక్కరి కి కృతగ్నతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సత్యం కు స్వాగతం పలికి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దొరల ప్రభుత్వం పోయింది అని అన్నారు. ప్రజల ప్రభుత్వం వచ్చింది అని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం అని చెప్పారు. పది లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుంది అని అన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా డైరెక్ట్ గా వచ్చి నాతో పని చేసుకోవచ్చు అని అన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నీ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. కొడిమ్యాల మండల%శీ% ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పిసిసి సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, జీవన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, దిలీప్, ఎంపిటిసి రాజేశ్వరీ, మల్లేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆలయ అధ్యక్షుడిగా బొడిగె వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శి గా చేపూరి సత్యం, గౌరవ అధ్యక్షులుగా గొల్లపల్లి శ్రావణ్ ,వెంసాని రవీందర్ యాదవ్, కోశాధికారిగా దండే సత్యానంద్, ఉపాధ్యక్షులుగా బొడిగె వెంకన్న ,ఎలిగేటి రాములు, ఎన్నం మునీందర్, మునిగాల సుధాకర్, పోతురాజు లను, కార్యదర్శులుగా ఉసుకే శేషు ,పిట్టల సత్యం, వెల్మ విజయేందర్ రెడ్డి ,బత్తిని ప్రశాంత్ లను, ప్రచార కార్యదర్శిగా సామల వేణు, కార్యవర్గ సభ్యులుగా మామిడాల నిరంజన్ ,గుర్రం సమర్ రెడ్డి, మావూరం శ్రీనివాస్, చల్ల శివ, అనుమండ్ల రాజశేఖర్, పూసాల సతీష్, బండారి వీరమల్లు ,యామ రమేష్, మరిమడ్ల రాజిరెడ్డి, ముఖ్య సలహాదారులుగా కత్తి రమేష్, నలుమాచు రామకృష్ణ ,నోముల గోపాల్ రెడ్డి ,సింహాచలం హరికృష్ణ, పోరండ్ల భాస్కర్, పూసాల భూమేష్ ,కట్టసత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సాయిబాబా ఆలయ ట్రస్టు నూతన కార్యవర్గం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ట్రస్టు నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ట్రస్ట్ సభ్యుల సమవేశం ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి అధ్యక్షతన జరగగా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గుర్రం హన్మంతరెడ్డి ఉపాధ్యక్షులుగా యేలిగేటి సుధాకర్,వడ్నాల శ్రీనివాస్, కటకం మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి డోలి రాజయ్య,సంయూక్త కార్యదర్శిగా మామిడాల వెంకటాద్రి,కొల్లూరి ఆనందం ,దూస రాము ,కోశాధికారి దండె లింగన్న కార్యవర్గ సభ్యులుగా సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, దూస లక్ష్మీనర్సయ్య,గుర్రం చంద్రారెడ్డి,తాటిపెల్లి అంజయ్య , కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు,పిట్టల లచ్చయ్య ఎన్నికయ్యారు.

## సాంప్రదాయ బద్దంగా గ్యార్మీ షరీఫ్ పండుగ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని మామి%శీ%డ్ల వాడలో శనివారం రాత్రి గ్యార్మీ షరీఫ్ పండుగ ముస్లింలు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి పండుగ గురించి వివరించారు. అనంతరం పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్, మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, అప్సర్ పాషా, నవాబ్ పాషా, సిరాజ్, ఫర్మన్, హది కాలిద్, అలిమ్, జలీల్, నవాజ్ సల్మాన్, సాబీర్, సమీర్, అన్ను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

### - బిఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా ప్రారంభించినటువంటి మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను ఆయన నియోజక వర్గం పరిధిలోని ప్రయాణ ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని రూట్లలో మరిన్ని బస్సుల సంఖ్యను పెంచాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో మరిన్ని వ్యాధులను చేర్చాలని సూచించారు. అనంతరం మహిళలకు జీరో టికెట్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సుచరిత, మునిసిపల్ కమిషనర్ , జిల్లా అధికారులు, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ఆర్డీవో రాజేశ్వర్

**సూర్య, కోరుట్ల టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి చేయూత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరులంతా ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. ఆదివారం మహాలక్ష్మి పథకాన్ని స్థానిక జి ఎస్ గార్డెన్ లో జెండా ఊపి ఆయన ప్రారంభించారు. మహిళలకు జీరో టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రూట్లలో బస్సుల సంఖ్యను పెంచడంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద గతంలో ఉన్న పరిమితిని చేయూతకింద 10 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చున్నారు. అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీరాములు అమరేందర్, నేమూరి భూమయ్య,మ్యాకల నర్సయ్య,వీరవత్తిని దశరథం,గడ్డం సాయి కృష్ణ,డి ఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య - మానకొండూర్ :**
ఆరోగ్యశ్రీ మహాలక్ష్మి పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. మానకొండూరు ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆదివారం మొదటిసారిగా మానకొండూరుకు వచ్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం మానకొండూరు చెరువు కట్ట నుండి పల్లె మీద వరకు ర్యాలీ చేపట్టారు.



పల్లె మీద బస్టాండ్ వద్ద తన అభిమానులు భారీ గజమాలను క్రేన్ సహాయంతో తన కవ్వంపల్లికి వేశారు. మహిళలు మంగళ హారతులతో ఆశీర్వదించారు. మానకొండూరు లోని బస్టాండ్ వద్ద మహాలక్ష్మి పథకం కింద ఆర్టిసి బస్సును ఆయనతోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించి అందులో మహిళలు, విద్యార్థినిలతో ప్రాథమిక ఆరోగ్యము కేంద్రం వరకు ప్రయాణించారు. స్థానిక పిహెచ్ సిలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలలోనివి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించినట్లు ప్రజలందరూ వీటిని సద్వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ సేవలను రాష్ట్ర ప్రజలు మరిచారన్నారు. ఇప్పటినుండి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దాసాని



సులోచన డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, జిల్లా కార్యదర్శి గసికంటి సంపత్,సర్పంచ్ బొల్లా మురళీధర్, ఎంపిటిసిలు చలిగంటి సంపత్, ఎరవేణి రామాంజనేయులు, మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ఆరెల్లి సంపత్ గౌడ్, రేమిడి శ్రీనివాసరెడ్డి, రామిడి తిరుమల్ రెడ్డి, మీసా సత్యనారాయణ,డా. భరత్ గాంధీ రెడ్డి, మర్రి ఓదెలు,ఏగోలపు శ్రీనివాస్ గౌడ్, దూలం దేవేంద్ర, కవిత తదితరులు పాల్గొన్నారు.




## బైక్ ఆటో ఢీకొని వ్యక్తి మృతి,ఒకరికి గాయాలు

**సూర్య బోయినపల్లి**





బోయినపల్లి మండలం, కొదురుపాక వద్దగల కేడీసీసీ బ్యాంకు ముందు ఆదివారం ఎదురెదురుగా బైక్ ఆటో ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి .స్థానికుల సమాచారంతో 108 సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుని ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బైక్ పై నుండి పడిన ప్రమాదం లో యువకుడి మృతి

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన కుర్మ మహేష్ 20 అనే యువకుడు బైక్ పై నుండి పడి తలకు తీవ్ర గాయాలు కావడం తో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఏస్ ఐ డి.సుధాకర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం శనివారం రాత్రి మృతుడు పొత్తూరు గ్రామం నుండీ ఇల్లంతకుంటకు వెళుతూ కందికట్కూరు గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి విద్యుత్ పోల్ కు డికోట్టడం తో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని తండ్రి కుర్మ అశోక్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## కవ్వంపల్లికి స్వాగతం పలికేందుకు తరలిన నాయకులు.

**సూర్య. ఇల్లంతకుంట**
మానకొండూరు నియోజక వర్గ ఎమ్మెల్యే గా కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసి తొలి సారిగా నియోజక వర్గంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు ఆదివారం శనిగరం కు తరలివెళ్లారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు శాలువాలు కప్పి, బోకెలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వుట్కూరి వెంకట రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి, మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్, ఎంపిటిసి కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, కథ సుమలత మల్లేశం, నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, మండల మహిళ అధ్యక్షురాలు అయ్యన్నగారి సత్యారెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఘన స్వాగతం పలికిన ప్రజలు

- వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన అడ్లురి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలం రాజారాం పల్లి చౌరస్తా వద్ద వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి , సోనియా గాంధీ పుట్టిన రోజు నాడే ప్రమాణ స్వీకారం చేసి నేడు ధర్మపురి నియోజకవర్గానికి వెళ్తున్న తరుణంలో ఎండపల్లి మండలంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు అనంతరం వివేకనంద విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించుకొని గెలుపుకు తోడుపడిన ప్రజలకు నాయకులకు ఎప్పుడు అండగా ఉంటానని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. భారీ ప్రజానీకం తరలివచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఎక్కిలిపురం హనుమవ్వ, చెప్పాలసి ధర్మపురి, మర్రిపల్లి గంగవ్వ, తర్రె నర్సయ్య లు అనారోగ్యంతో బాధపడుతూ గత వారంలో మరణించగా ఇతర కుటుంబాల్ని వేములవాడ నియోజ కవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పల్లి గంగాధర్, ఎర్రం గంగ నర్సయ్య, గంధం మనోజ్, తర్రె లింగం,కట్కూరి దాసు, దయ్యాల శ్రీను, ధర్నా మల్లేశం, ఇప్ప మహేష్, అక్కనపల్లి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, దిలీప్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు సోమయ్యగారి అశోక్ ఆదివారం మానకొండుర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ..

**సూర్య బోయిన్ పల్లి**



బోయిన్పల్లి మండలం కోదురుపాక గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భజనలతో కీర్తనలతో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అయ్యప్ప గురు స్వాములు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు కొదురుపాక కు చెందిన జోగినపల్లి పల్లి అజిత్ రావు దంపతులు మహా పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అయ్యప్ప స్వాములు ప్రజలు భారీగా తరలివచ్చి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు అయ్యప్ప మెట్లను సర్వాంగ సుందరంగా అలంకరించారు అయ్యప్ప మెట్లకు జ్యోతి వెలిగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయిన్ పల్లి**
వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో ఆదివారం బోయిన్పల్లి మండలం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాసని కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కట్ట లచ్చయ్య ,ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ మండల నాయకులు ఎండి హుస్సేన్, బోయిని ఎలేష్, దండు రవి తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ పురస్కారం పొందిన బాల నృత్య కళాకారిణి

**సూర్య,రాయికల్**
తెలుగు వెలుగు సాహితీ వేదిక ( జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ) తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు,ఒరిస్సా,కర్ణాటక రాష్ట్రాలలో ప్రతిభ చాటిన వారికి ఇచ్చే జాతీయ పురస్కారము ను జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన బొమ్మ కంటి అంజన శ్రీ అందుకున్నది.బాల నృత్య కళాకారిణి అంజనా శ్రీ కూచిపూడి నాట్య కళా రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచి నాట్య కళా రత్న జాతీయ గౌరవ పురస్కారం ను విజయవాడలో బాల సదన్ భవనం లో అతిధుల చేతుల మీదగా పురస్కారాన్ని అందుకున్నది.ఈ కార్యక్రమంలో తమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు,రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ శాఖ తెలుగు వెలుగు సాహితి వేదిక పాలోజు రాజకుమార్,చైర్మన్ తెలుగు వెలుగు సాహితి వేదిక కటకం రాజేంద్రప్రసాద్,న్యాయ సలహాదారులు తెలుగు వెలుగు సాహితి వేదిక, బొమ్మ కంటి అంజన్న శ్రీ తల్లిదండ్రులు బొమ్మ కంటి నాగరాజు గౌతమి,అలాగే ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు కరీంనగర్ జోన్ స్థాయి క్రీడలు

**సూర్య, హుజురాబాద్:**
ఈనెల 11వ తేదీ సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నాలుగు జిల్లాల స్థాయి కరీంనగర్ జోన్ హాకీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎస్జిఎఫ్ సారయ్య, రవి కుమార్ లు తెలిపారు. కరీంనగర్, పెద్దపెల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల కు చెందిన అండర్ – 14, 17 బాల బాలికలు హాకీ సెలక్షన్స్ జరుగునని వారు తెలిపారు. ఈ జిల్లాలకు చెందిన అర్హత గల బాలబాలికలు హాజరు కావాలని కోరారు. వారి వెంట ఫోటోతో కూడిన హెడ్ మాస్టర్ ధృవీకరించిన సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికేట్, డేట్ ఆఫ్ బర్త్, ఆధార్ కార్డు జిరాక్సులు తమ వెంట తీసుకొని రావాలని ఆయన కోరారు.

# హరీష్ రావు ఉచిత సలహాలు మాకు అవసరం లేదు

- ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తాం - సరైన సమయంలోనే రైతు భరోసా అందిస్తాం
- తెలంగాణను తాకట్టు పెట్టిన పార్టీ బిఆర్ఎస్ - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మాజీ మంత్రి హరీష్ రావు ఉచిత సలహాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను అమలు చేయదేమోనని బీఆర్ఎస్ నాయకులు సంబర పడ్డారని,కానీ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేయడంతో బిఆర్ఎస్ నాయకుల్లో వణుకు పుట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద, బడుగు,బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ అన్న మహేందర్ రెడ్డి, బ్యాంకుల జాతీయకరణ నుండి పేదలకు పనికి ఆహారం పథకం వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీయించి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే అర్హత లేదని ఆయన విమర్శించారు.




సరైన సమయంలో రైతు భరోసా కింద రైతులకు 7500 ప్రభుత్వం కచ్చితంగా అందజేస్తుందని ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే ఆరోగ్యశ్రీ పరిమితి పెంపుతో పాటు మహాలక్ష్మి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతుబంధు డబ్బులను రైతులకు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పలేదని, ఖజానాలో డబ్బులు లేక బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు కావాలని ఈసీ స్పందించేలా మాట్లాడి రైతుబంధు నిధులను ఆపేలా చేశారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరసయ్య, గోలి వెంకటరమణ, సామల దేవదాస్, వేల్పుల తిరుపతిరెడ్డి,మ్యాన ప్రసాద్, మైనారిటీ నాయకులు ఎండి కాజా, అహ్మద్,మహిళా నాయకులు కాముని వనిత,చందన,తౌటు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసి ముథోల్ ఎమ్మెల్యే

- ముథోల్‌తో బండి సంజయ్ కు ప్రత్యేక అనుబంధం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజ య్ కుమార్ ను కలిశారు. ఆదివారం కరీంన గర్ వచ్చిన రామారావు పటేల్ ఎంపీ కార్యాలయానికి వచ్చి సంజయ్ తో అరగంటకు పైగా సమావేశమయ్యారు. ముథోల్ తో బండి సంజయ్ కు మొదటి నుండి ప్రత్యేక అనుబంధముంది. బైంసా అల్లర్ల నేపథ్యంలో నియోజకవర్గంలోని హిందుత్వవాదులపై ఎంఐఎం మూకలు దాడులు చేసి పలు ఇండ్లను ధ్వంసం చేసిన సందర్భంలో బండి సంజయ్ పలుమార్లు అక్కడికి వెళ్లి హిందుత్వ వాదులకు అండగా నిలిచారు. బాధితులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా ముథోల్ లో పాదయాత్ర చేయడంతోపాటు భారీ బహిరంగ సభ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా హెలికాప్టర్ లో ముథోల్ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన రామారావు పటేల్ మర్యాదపూర్వకంగా బండి సంజయ్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు సోమవారానికి వాయిదాపడిన నేపథ్యంలో కరీంనగర్ వచ్చిన బండి సంజయ్ ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంపీ కార్యాలయంలో గడిపారు. నియోజకవర్గంలోని పలువురు కార్యకర్తలను కలిశారు.

## కొండగట్టుఅంజన్నఆలయంలోమొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామివారినిఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలుఅందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ నామినేషన్ కు ముందు అంజన్న ఆలయంలో ముడుపు కట్టినముడుపు విప్పి మొక్కులు చెల్లించుకున్నట్లు ఆయన తెలిపారు అంతకుముందు ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు బల్వంతపూర్ స్టేజి వద్దనఘన స్వాగతం పలికి బలవంతపూర్ ఎక్స్ రోడ్ నుండి కొండగట్టు గుట్ట పైకి భారీ బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి ముత్తంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బల్వంతపూర్ సర్పంచ్ రమేష్ యువజన మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ లక్ష్మణ్ చారికటకం వినయ్ ఆగంతపు వంశందర్ శనిగారపు తిరుపతి నక్క అనిల్ ముత్యాల నరసింహారెడ్డి వెల్మ కృష్ణారెడ్డి శ్రీకోట శ్రీకాంత్ హరినాథ్ మర్రి లక్ష్మణ్ రాజు రెడ్డి కట్యూరి కరుణాకర్ మరాటి గంగారెడ్డి సాయి పాల్గొన్నారు.

## జగిత్యాలలో బాలుడి కిడ్నాప్ కు యత్నం

- పట్టుకుని దేహశుద్ధి చేసిన స్థానికులు
- పోలీసుల అదుపులో నిందితుడు



**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ కు చెందిన కొక్కుల గోపి శైలజ దంపతుల కుమారుడు రాజు (12) అనే బాలుడిని అలీ అనే వ్యక్తి ఆదివారం కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించాడు. బాలుడు రాజుకు మతిస్థిమితం ఉండదని కుటుంబ సభ్యులు తెలిపారు. రాజు ఇంటి బయట గాలిపటాలు ఎగురవేస్తుండగా అలీ అక్కడికి వచ్చి మాయమాటలు చెప్పి కొత్త బస్ స్టాండ్ వరకు తీసుకువెళ్లాడు. అక్కడే ఉన్న రాజు తోటి పిల్లలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా బస్ స్టాండ్ కు వెళ్లి బస్ ఎక్కడానికి ప్రయత్నిస్తున్న అలీని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అయితే పట్టపగలే బాలుడి కిడ్నాప్ యత్నం పట్టణంలో చర్చానీయంశంగా మారింది.

## ప్రభుత్వ ఆసుపత్రి లో శిశువుల తారుమారు

- ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రం లోని మాతా శిశు కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా శిశువులు తారు మారైనట్లు తెలిసింది. జగిత్యాల, కోరుట్లకు చెందిన ఇద్దరు మైనారిటీ గర్భిణులకు శనివారం రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువులు జన్మించారు. వీరిని ఇంకు బెటర్ లో ఉంచగా అక్కడి నుంచి మారినట్లు తెలుస్తోంది. శిశువుల మార్పిడి గుర్తించిన తల్లిదండ్రులు ఆందోళన చేయడంతో ఎవరి శిశువులను వారు మార్చుకోవడంతో గొడవ సద్దుమణిగింది. దీనిపై అధికారులు శిశువు మారలేదని అనుమానం వ్యక్తం చేసినట్లు చెప్పుతున్నారు. డ్యూటీ నర్స్ నిర్లక్ష్యం కారణంగా మారినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ నర్స్ పై చర్యలు తీసుకోవాలని బాధితుడు అన్వర్ మహమ్మద్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఐ టి, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రిగా నియమితులైన దుద్దిళ్ల శ్రీధర్ బాబుని, రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రిగా నియమితులైన పొన్నం ప్రభాకర్ని హైదరాబాద్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.





## చార్జీ ల్లేని ప్రయాణం.. మహిళా సాధికారతకు సంకేతం

- వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**సూర్య వేములవాడ / కరీంనగర్ ప్రతినిధి**

మహాలక్ష్మి పథకం పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక బస్టాండ్ లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత బస్సు సౌకర్యం మహిళా సాధికారతకు ఒక సంకేతమని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించి వారికి సముచితస్థానం కల్పించామన్నారు. గత పాలకులు పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని, మా ప్రభుత్వం పేదలను అక్కున చేర్చుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమాలను ఏకకాలంలో .. సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి,జిల్లా రవాణాశాఖ అధికారి కొండల్ రావు,కౌన్సిలర్ బింగి శ్రీనివాస్,జడ్పీటిసి నాగం కుమార్,నాయకులు శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు..